

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

సన్‌రైజర్స్‌ను ముంచిన వైభవ్, ఆర్చర్



సంపుటి : 14 | సంచిక : 149 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 29-05-2026 | పేజీలు :12 | వెల :03/-


# సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కామన్ మ్యాన్

వర్చువల్‌గా మహానాడు అదరగొట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. వర్చువల్‌గా మహానాడు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రెండ్రోజుల పాటు వర్చువల్ మహానాడు అద్భుతంగా జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మహానాడు ముగింపు సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు... కామన్ మ్యాన్ అని స్పష్టం చేశారు. ఈ 23 నెలల్లో రూ. లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. ప్రతి సంవత్సరం టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నామని వివరించారు.ఒకప్పుడు పరదాల పాలన... ఇప్పుడు ప్రజల పాలన అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా చూస్తున్నామని చెప్పారు. పోకిరీలు, ఆకతాయిల ఆటకట్టిస్తామని ప్రకటించారు.



ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. టీడీపీ కార్యకర్తల పార్టీ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నాయకులు వస్తారు.. కొందరు కుప్పిగంతులు వేస్తారు.. పార్టీని మోసేది మాత్రం కార్యకర్తలే అని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో కనిపించిందన్నారు. 16 లక్షల 75 వేల మంది వర్చువల్‌గా ఈ మహానాడుకు హాజరయ్యారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు వివరించారు.18 దేశాల నుంచి ఆన్‌లైన్‌లోకి వచ్చారని పేర్కొన్నారు. రికార్డు సృష్టించడం, తిరగరాయడం, రికార్డులు బద్దలుకొట్టడం టీడీపీకే సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల బీమా కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. 2047 విజన్ తయారు చేశామని.. స్వర్ణాంధ్రగా మార్చాలని ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు సరైన సమయంలో కేంద్రం సహకరించిందని సీఎం చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచుకోకపోతే మనం నిలబడలేమన్నారు. ప్రగతి లేకపోతే స్థిరంగా నిలబడలేమని చెప్పారు. రాష్ట్రానికి గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వచ్చాయంటే ఆనంద పడ్డానని తెలిపారు. 23 నెలల్లోనే ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు సాధనలో ముందున్నామని వివరించారు. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి పీ 4 తీసుకువచ్చామన్నారు. అలాగే పెట్టుబడిదారుల్లో కూడా నమ్మకాన్ని తీసుకువచ్చామని పేర్కొన్నారు. సైనింగ్, ఎంవోయూ, గ్రౌండింగ్, ఓపెనింగ్ అన్ని వేగవతం చేస్తున్నామని తెలిపారు. 36 రోజుల్లో ఫైటర్ జెట్ పరిశ్రమను తీసుకువచ్చామంటే.. అదే మన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని సోదాహరణగా వివరించారు. అన్ని విధాలా సన్నద్ధం కావాల్సి ఉందని తెలిపారు.



# భారత్‌ను దాటిన తైవాన్

భారత్ జనాభా 147 కోట్ల పైమాటే. అందులో నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎవీసఈ) నమోదిత ఇన్వెస్టర్ల సంఖ్య 13 కోట్ల పైచిలుకే. మన ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్లలో కనీసం ఆరో వంతు జనాభా కూడా లేని చిన్న దేశం. అత్యంత విలువైన స్టాక్ మార్కెట్లలో ఐదో స్థానానికి..భారత్ జనాభా 147 కోట్ల పైమాటే. అందులో నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎవీసఈ) నమోదిత ఇన్వెస్టర్ల సంఖ్య 13 కోట్ల పైచిలుకే. మన ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్లలో కనీసం ఆరో వంతు జనాభా కూడా లేని చిన్న దేశం తైవాన్ భారత్‌ను తాజాగా ఓ విషయంలో అధిగమించేసింది. ప్రపంచంలో అత్యంత విలువైన స్టాక్ మార్కెట్లలో భారత్‌ను వెనక్కి నెట్టి తైవాన్ ఐదో స్థానానికి చేరుకుంది. బుధవారం ట్రేడింగ్‌లో తైవాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెయిటెడ్ ఇండెక్స్ మరో 1.68 శాతం పెరిగింది. దాంతో ఆ ఎక్స్ఛేంజ్ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ 5 లక్షల కోట్ల డాలర్లకు చేరువైంది.

# విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు

నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో, ఐటీ రంగాభివృద్ధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాత్ర ఎంతో గొప్పదని, ఆయన విజనరీ లీడర్ అని రాష్ట్ర హోంమంత్రి అనిత కొనియాడారు. చంద్రబాబు నాయుడుకు ఉన్న దార్శనికత వల్లే నాడు ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా.. విభజన తర్వాత కూడా ఏపీ ఐటీ హబ్‌గా ఎదగడానికి బలమైన పునాదులు పడ్డాయని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 'రాష్ట్ర విభజన జరిగిన సమయంలో దాదాపు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో నవ్యాంధ్ర ప్రస్థానం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రారంభమైంది. చంద్రబాబు తన సుదీర్ఘ అనుభవంతో, అపారమైన దార్శనికతతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఎన్నో విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చారు.



# ఉక్కుకు కోక్ కొరత

స్టీల్‌ప్లాంటు పరిస్థితి ముందు నుయ్యి...వెనుక గొయ్యి అనే చందంగా మారింది. కర్మాగారంలో తయారుచేసుకుంటే టన్నుకు రూ.25 వేల కంటే తక్కువ వ్యయం.స్టీల్‌ప్లాంటు పరిస్థితి ముందు నుయ్యి...వెనుక గొయ్యి అనే చందంగా మారింది. స్టీల్ తయారీలో కీలకమైన కోక్ ధర ప్రపంచ మార్కెట్‌లో రోజురోజుకూ పెరిగిపోతోంది. కోకింగ్ కోల్ తెచ్చుకుని ఇక్కడే కోక్ తయారు చేసుకుంటే టన్నుకు రూ.25 వేల కంటే తక్కువే అవుతుంది. కానీ అందుకు అత్యంత కీలకమైన కోక్ ఓవెన్ బ్యాటరీలు ప్లాంటులో శిథిలావస్థకు చేరడంతో అవసరమైన మేర కోక్ తయారు చేసుకోలేని పరిస్థితి. ఓవెన్ల ద్వారా వచ్చే వృథా మిల్స్ అన్నీ 100 శాతం నడుస్తాయి. తయారవుతుంది.



# నీట్ పరీక్ష ఎయిర్‌ఫోర్స్ సాయం



జూన్ 21న నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నపత్రాల రవాణాకు ఎయిర్‌ఫోర్సు సాయం తీసుకునే ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేపర్ లీక్ నేపథ్యంలో రద్దు చేసిన నీట్ పరీక్షను మరోసారి జూన్ 21న నిర్వహించనున్న కేంద్రం ఈ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి ఎలాంటి లోపాలకు తావు లేకుండా ప్రశ్న పత్రాల తరలింపు కోసం ఎయిర్‌ఫోర్స్‌ను వినియోగించే ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.నీట్ పరీక్ష ఏర్పాట్లకు సంబంధించి గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్, విద్యాశాఖలోని ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ప్రధాని కార్యాలయం అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యన్నతికి పాటుపడిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.చీడిగుమ్మలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మ ప్రతీకని, ఆయన వ్యక్తికాదు.. శక్తి అని కొనియాడారు. రాజకీయ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి రికార్డు సృష్టించారని అన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, వృద్ధులకు పింఛన్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు, పద్మావతి మహిళా యూనివర్సిటీని స్థాపించిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. మండల వ్యవస్థను ఏర్పాటు చేసి పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గొలుగొండ మండలానికి రూ.44 కోట్ల విలువై 353 అభ్రివృద్ధి పనులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, నర్సీపట్నం జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నమస్కరిస్తున్న చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు. పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.మహానాడు వేదికగా తమ 23 నెలల పాలనను సమీక్షించుకున్నామని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. వర్చువల్ విధానంలోనూ ఇంత భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.రికార్డులు సృష్టించడం, తిరగరాయడం టీడీపీకే సాధ్యమని మరోసారి నిరూపించామని అన్నారు.



# ఉల్లాసంగా, ఉత్సాహంగా

మహానాడును పురస్కరించుకుని గురువారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. రెండో రోజు ఘనంగా మహానాడు.మహానాడును పురస్కరించుకుని గురువారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. వీటికి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమాలను లైవ్‌లో వీక్షించారు. గురువారం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 103వ జయంతి కావడంతో ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించారు. ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడే వెంకట పట్టాభి, లొడగల కృష్ణ, వీఎంఆర్‌డీఏ మాజీ చైర్‌పర్సన్ అక్కరమాని నిర్మల, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పల్లె వెలుగు
అవినీతిపై విషూ
RNI-APTEL/2012/46499

శుక్రవారం 29-05-2026

# గుండె ఆపరేషన్ కు10,000 ఆర్థిక సహాయం చేసిన ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మే 28) :--



పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కొండమ్మ ప్రభాకర్, లారీ డ్రైవర్ గజ్జి దాసుకి కొంతకాలంగా అనారోగ్యంతో గుండె ఆపరేషన్ చేయించుకున్నారు వారికి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ బుగ్గన నాగభూషణశీ రెడ్డి, ప్రభాకర్ కి 5,000, గజ్జి దాసుకి 5,000 రూపాయలు ఇద్దరికీ 10,000 ఆర్థిక సాహయం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాపేట వైసిపి కార్యకర్తలు గజ్జి మురళి, నత్తి మృత్యుంజయుడు, కొండమ్మ రవి, ముద్దవరం నరేష్,జొల్లు బాలాజీ పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విధ్వంసానికి పూనుకుంటుంది





పల్లెవెలుగు ప్రతినిధి (మే 28) :--

రైతాంగానికి వెన్నుపోటు పొడిచిన బీజేపీ మోడీ ప్రభుత్వం. ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్. ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో దగ్ధం చేసి,దేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విధ్వంసానికి పూనుకుంటుందని అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మండిపడ్డారు. అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జాతీయ కమిటీ పిలుపుమేరకు , ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం చేయడం జరిగిందిని . అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలు అనుసరించి, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తుందని అన్నారు. 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచడానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. రైతాంగం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ రైతుల గోసను పరిగణలోకి తీసుకోకుండా కంటి తుడుపు చర్యగా నామమాత్రం పెంచుతూ నిర్ణయం చేయడం అంటేనే రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టడమేనని అన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుల మందులు, కూలీల వేతనాలు, డీజిల్,విద్యుత్,సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానంటుతున్న ఎం ఎస్ పి ఎ2+ఖీూ ప్రకారం ధరలు నిర్ణయించడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎం.ఎస్.పి కి రైతులు పెట్టిన పెట్టుబడులకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే సాధారణ, ఏ గ్రేడ్ వరి పంటలకు 72 రూ,,లు, మొక్కజొన్న 10, పత్తి 557,పెసల్లు 12రూ,,లు మాత్రమే పెంచడం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. ప్రభుత్వం అమెరికా డబ్ల్యూటీవో ఒత్తిడికి తలొగ్గి వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వలన అన్ని రకాల పంటల ఉత్పత్తులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. ఇప్పటికే రైతులు, కూలీలు చేసిన అప్పులు తీర్చలేక, పండించిన పంటలకు ధరలు లేక రోజుకి 173 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని కనీస మద్దతు ధర కల్పిస్తూ ఎంఎస్పి చట్టం చేయాలని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతే దేశానికి వెన్నెముకంటూనే రైతుకు వెన్నుపోటు పొడిచే మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కంటి తుడుపు చర్యగా నామమాత్రం పెంచుతూ నిర్ణయం చేయడం అంటేనే రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టడమేనని అన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుల మందులు, కూలీల వేతనాలు, డీజిల్,విద్యుత్,సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానంటుతున్న ఎం ఎస్ పి ప్రకారం ధరలు నిర్ణయించడం ఈ కార్యక్రమంలో ాూ×ఖమీూ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పోలేబోయిన కిరణ్, పెద్ద లింగయ్య, వడకల బయన్న, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు







**తెలుగు జాతి ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీక ఎన్టీఆర్ - డిఆర్ఓ రాము నాయక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా పర్యాటక అధికారి విజయలక్ష్మి తదితర అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ.. తెలుగు సినీ, రాజకీయ రంగాలలో ఎన్టీఆర్ గారు సృష్టించిన ప్రభంజనం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వెండితెరపై తన అపూర్వ నటనతో కోట్లాది అభిమానుల హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్, రాజకీయాల్లో ప్రజాహిత పాలనతో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో ఆయన పోషించిన పాత్రలు తెలుగు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ముఖ్యంగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి దైవిక పాత్రల్లో ఆయన నటన ప్రజల హృదయాల్లో దైవసమాన స్థానం సంపాదించిందన్నారు. ఏ పాత్ర పోషించినా దానిలో జీవించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగల మహానటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్ సాధారణ కుటుంబం నుంచి వచ్చి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచారని తెలిపారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి, ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి కళారంగాన్ని ఎంచుకోవడం ఆయన సంకల్పబలానికి నిదర్శనమన్నారు. 1949లో విడుదలైన “మనదేశం” చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసిన ఎన్టీఆర్ గారు, అనంతరం అనేక చారిత్రక, పౌరాణిక, సామాజిక చిత్రాలలో అజరామర పాత్రలు పోషించి తెలుగు చలనచిత్ర చరిత్రలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగానే కాకుండా ప్రజానాయకుడిగా కూడా తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా బక్రీద్ వేడుకలు









**త్యాగానికి, సత్యానికి ప్రతీకగా నిలిచిన పర్వదినం**

**ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతిని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు.**

**గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ముస్లింల డిమాండ్.**

**మసీదుల అభివృద్ధికి మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ కృషి అభినందనీయం: ఇమాములు సంఘం అధ్యక్షులు అంజద్ భాషా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బక్రీద్ పండుగ త్యాగం, సత్యం యొక్క ఔన్నత్యాన్ని చాటిచెప్పే పర్వదినమైన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరుల తరహాలోనే నంద్యాలలోని ముస్లింలు కూడా ఈ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా ఈ సందర్భంగా ముస్లింలు సాంప్రదాయబద్ధంగా ‘కుర్బానీ‘ ఇచ్చారు. ప్రత్యేక ఈద్ నమాజ్: స్థానిక సాయిబాబా నగర్‌లో జరిగిన బక్రీద్ వేడుకలలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఈద్ నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. బక్రీద్ పండుగ విశిష్టతను, త్యాగ గుణాన్ని వివరించారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ వేడుకల సందర్భంగా నంద్యాల ముస్లిం సమాజం ఒక ముఖ్యమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. దేశంలో మతసామరస్యానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే గోవును ‘జాతీయ జంతువు‘గా ప్రకటించాలని ముస్లింలు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ సేవలకు ప్రశంసలు: నంద్యాల ప్రాంతంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ అందిస్తున్న సేవలను అంజద్ భాషా ఈ సందర్భంగా కొనియాడారు. మంత్రి ఫరూక్ చొరవతో జరిగిన పలు అభివృద్ధి పనుల వివరాలను ఆయన వెల్లడించారు: రూ. 54 లక్షలతో నంద్యాల-భీమవరం రోడ్డులోని అల్ఫ్వార్ ఖాన్ ఈద్గా అభివృద్ధి పనులు. స్థానిక జామియా మసీదు అభివృద్ధితో పాటు, సాయిబాబా నగర్ లోని కుబ్రా షాదీఖానా నిర్మాణానికి రూ. 90 లక్షల నిధులు మంజూరు. ఫరూక్ అందిస్తున్న సేవలను అంజద్ భాషా ఈ సందర్భంగా కొనియాడారు. మంత్రి ఫరూక్ చొరవతో జరిగిన పలు అభివృద్ధి పనుల వివరాలను ఆయన వెల్లడించారు: రూ. 54 లక్షలతో నంద్యాల-భీమవరం రోడ్డులోని అల్ఫ్వార్ ఖాన్ ఈద్గా అభివృద్ధి పనులు. స్థానిక జామియా మసీదు అభివృద్ధితో పాటు, సాయిబాబా నగర్ లోని కుబ్రా షాదీఖానా నిర్మాణానికి రూ. 90 లక్షల నిధులు మంజూరు. నంద్యాల పరిసర ప్రాంతాల్లోని పలు మసీదుల ఆధునీకరణ, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి. నంద్యాల నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, ప్రార్థనా మందిరాల నంద్యాల పరిసర ప్రాంతాల్లోని పలు మసీదుల ఆధునీకరణ, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి. నంద్యాల నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, ప్రార్థనా మందిరాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్‌కు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం మరియు ముస్లిం సమాజం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

# మహానాడు సక్సెస్ - మహిళలకు ఎమ్మెల్యే బుడ్డా ధన్యవాదాలు











**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 28 :**

శ్రీశైలం నియోజకవర్గం లో క్లస్టర్ల స్థాయిలో రెండు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతమైంది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలోని బండి ఆత్మకూరు, పార్నపల్లె లకు సంబంధించిన క్లస్టర్లు భోజనం మల్లేశ్వర్ రెడ్డి కంచర్ల లింగారెడ్డి ల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు మహానాడు కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం నాడు జరిగిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు మహిళా లోకం కూడా పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమానికి తరలివచ్చింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రుల ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం మహానాడు సభలో ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పరిధిలో క్లస్టర్ల పరిధిలో మహానాడు ఇంత పెద్ద ఎత్తున జరుగుతుందని ఊహించలేదని, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గతంలో జరిగిన మహానాడుకు ప్రస్తుతం క్లస్టర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడుకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఏదో ఒక జిల్లాలో మహానాడు కార్యక్రమం జరుగుతూ ఉండేదని, ఇక్కడి నుండి అంత దూరం కార్యకర్తలు వెళ్లాలంటే ఎంతో ప్రయాసలతో కూడుకున్న పని అని చెప్పారు. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ కమిటీ యువ నాయకుడు లోకేష్, నిర్ణయం తీసుకొని క్లస్టర్ల స్థాయిలో మహానాడు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం హ ర్శించదగ్గ విషయమని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా మహానాడు కార్యక్రమాలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. మహానాడు అంటే ఏమిటో క్రింది స్థాయి కార్యకర్తలకు కూడా తెలియాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే సిద్ధాంతాలతో పుట్టిన పార్టీ అని, బడుగు బలహీనవర్గాల వారిని ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో పుట్టిన పార్టీ అని గుర్థ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు 35 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని కాంగ్రెస్ నాయకులు పరిపాలించారని, వారి పరిపాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆరు నెలలపాటు రాష్ట్రమంతటా 36 వేల కిలోమీటర్లు తిరిగారని బుడ్డా గుర్తు చేశారు. అవినీతి రహితమైన పాలన అందించాలని, పేద బడుగు వర్గాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి పేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రధానంగా తెలుగు గంగ ను నందమూరి తారక రామారావు ఏర్పాటు చేయడం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. 1985లో తెలుగు గంగ ఏర్పాటుకు అప్పట్లో ఎన్టీఆర్ శంకుస్థాపన చేయడం జరిగిందని 1996లో కాలువ నిర్మాణం పూర్తి అయినది అని చెప్పారు. గతంలో ఈ ప్రాంతమంతా బీడు భూములుగా ఉండేవని, పంటలు సాగుకు నోచుకోక కడుపునిండా తినే పరిస్థితులు కూడా అప్పట్లో ఉండేవి అని చెప్పారు. ఎన్టీ రామారావు పుణ్యమా అని తెలుగంగ ఏర్పాటు కావడంతో, నేడు రైతులందరూ రెండు కార్లు పుష్కలంగా పంటలు పండించుకుంటూ తాము కడుపు నింపుకుంటూ పదిమందికి అన్నం పెట్టే స్థాయికి చేరుకున్నారంటే అది ఎన్టీ రామారావు చదివేనని బుడ్డా కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ చలవతో శ్రీశైలం నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో గ్రామ గ్రామాన సిమెంట్లు రోడ్లు నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎంతోమంది పేదలకు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను పేదలకు అందివ్వడం జరిగిందని అన్నారు. రాబోవు రోజులలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో కార్యకర్తలు అందరూ పార్టీని బలోపేతం చేసేందుకు,అభివృద్ధి కొరకు సిద్ధం కావాలని బుడ్డా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఎమ్మెల్యే సన్మానించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రెండు రోజులపాటు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషిచేసిన క్లస్టర్లను, యూనిట్లను, గ్రామ అధ్యక్షులను, బూత్ కన్వీనర్లను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభినందించారు. మహానాడు సక్సెస్ లో పాలు పంచుకున్న టిడిపి కార్యవర్గం క్లస్టర్ల పరిధిలో రెండు రోజులపాటు జరిగిన మహానాడు కార్యక్రమం విజయవంతం అయ్యే విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యవర్గం కార్యకర్తలు పాలుపంచుకున్నారు. గ్రామ గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలను మహిళలను మహానాడు కార్యక్రమానికి వచ్చేలా కృషి చేశారు. నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగు గంగ డిస్ట్రిబ్యూటర్ వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి, పరమటూరు సింగిల్ విండో చైర్మన్ సాయి బాబా రెడ్డి, యువ నాయకుడు రేగటి రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు చిట్టిబట్ల భరద్వాజ్ శర్మ, వడ్డు మధుసూదన్ రెడ్డి, నల్ల నాగేశ్వర్ రెడ్డి, జాకీర్ ఖాన్, పాల సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బైరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, లతోపాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, మహానాడు విజయవంతం కావడంలో కృషి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు అందరికీ క్లస్టర్లు కంచర్ల లింగారెడ్డి, భోజనం మల్లేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తమకు అప్పగించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మహానాడు సక్సెస్ కావడంతో పార్టీ వర్గాలు ఎంతో సంబరపడుతున్నాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్ఐ జగన్మోహన్, పోలీస్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం విజయవంతమైనందుకు బందోబస్తు నిర్వహించినందుకు క్లస్టర్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఈవోలు తప్పనిసరిగా హాజరు కావాలి

**ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో పాల్గొనని అధికారులపై చర్యలు తప్పవు : జిల్లా దేవాదాయ శాఖ అధికారి పాండురంగ రెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల ఇన్‌చార్జి ఈవోలు ప్రతి సోమవారం ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి డి. పాండురంగ రెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. గైర్హాజరైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. పీజీఆర్ఎస్‌కు ఈవోలు హాజరవడం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. దేవాదాయ శాఖపై ప్రజల్లో మరింత సానుకూల స్పందన ఏర్పడేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి ఈవో ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని స్పందించాలని పాండురంగ రెడ్డి కోరారు.

## ఆళ్లగడ్డలో ఈనెల 29న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




"వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వ తేదీ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బక్రీద్ వేడుకల్లో టిడిపి నాయకులకు మైనారిటీ నాయకుల ఘన సత్కారం





**హోళగుంద పల్లె వెలుగు మే 28**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గజ్జహళ్లి గ్రామ మైనారిటీ యువనాయకులు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్‌ను, టిడిపి యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ ను టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మొయిన్‌లను పూలహారం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్, ఈబీజీ రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు "ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జహళ్లి గ్రామానికి చెందిన ముల్లా ఆలం, బాషా, శేక్షవలి, ఖాదర్, హుస్సేన్, షాషు, శశావలి యువనాయకులు, మైనారిటీ నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సుకతను శక్తిగా మార్చుకో అభివృద్ధిలో సారథివై సాగిపో

**పల్లె వెలుగు :**



ఓ మనిషి ఆలోచనల ప్రవాహాన్ని ఆపకు నీలోని ఉత్సుకతను మేల్కొలుపు ఆలోచనే నీఆయుధం ఆలోచనే నీ అభివృద్ధి ఆలోచనే నీ చైతన్యం ఉత్సాహం ఉషారు. ఉల్లాసం నీ జీవన శైలి అవుతే ప్రగతి సాధననీ కార్యచరణ ఔతది ప్రశ్నించే నైజం నీకు ఒక వరం, అదే నీ ప్రగతికి మూలాధారం. మనసులో కలిగే ఆలోచలను చేతుల్లో చూపే శక్తిగా మార్చు ఆశయాల వైపు అడుగులు వేస్తూ లక్ష్య సాధనకు ఉపక్రమించు. ఊహల ప్రపంచం దాటిపో.వాస్తవ రూపం వైపు సాగిపో వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు తల పెట్టవోయి ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేస్తూ నీ సృజనను శ్రమను ఉత్పాదకత శక్తిగా మార్చు శక్తిని వృధా చేయక.మారుతున్న కాలంతో నీవు మారినైపుణ్యాలకు పదును పెట్టు అభివృద్ధిని మొదలు పెట్టు సానుకూల ఆలోచనలతో సమాజాన్ని మార్చేయ్ పట్టుదల సంకల్పంతో ఉత్సాహంతో లక్ష్య సాధనకు ముందడుగు వేయాలి నీ ప్రగతి పయనం సాగాలి.విజయ తీరాలను తాకాలి నీలోని ఉత్సుకత కొత్త ఆలోచనలను ప్రశ్నలను రేకెత్తించటానికిమొదటి అడుగు కావాలి.ఉత్సుకత శక్తి సామర్థ్యాల మేళవింపుతో మెరుగైన ప్రగతిశీల కార్యాచరణతో మెరుగైన సమాజ అభివృద్ధిలో సారధిగా సాగిపో ఉత్సుకత ఉల్లాసం ఉత్సాహం ఊపిరిగా సమాజంలో ఉత్పాదకశక్తిగా ఎదిగి వికసిత భారత్ లక్ష్య సాధనకు ఉపక్రమించాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్.

# బక్రీదు పండుగ సందర్భంగా దర్గా, మసీదులు, ఈద్గాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు







భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ..



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగ సందర్భంగా దర్గా, మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. ఈ భద్రత ఏర్పాట్లలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ముఖ్యమైన ప్రాంతాలలో పికెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల పట్టణం తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో మాట్లాడుతూ పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఐపీఎస్, తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# మహానంది మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం ఈద్గాహ్‌ల్లో పండుగ సామూహిక నమాజ్ కోసం ముస్లింలు ఊరేగింపుగా చేరుకున్నారు. మౌలాన, మన్నన్ లు ధార్మిక ఉపన్యాసం చేస్తూ.. అల్లాహ్ ఆజ్ఞకు లోబడటం, త్యాగస్ఫూర్తి, సహనం, పరస్పర సహకారం బక్రీద్ పండుగ ప్రధాన సందేశాలని తెలిపారు. బక్రీద్ పండగ త్యాగాలకు ప్రత్యేకగా నిలిచే పండగ అని,ప్రతి ముస్లిం సోదరుడు సమాజ సేవాభావంతో ముందుకు సాగాలని, పేదలకు సహాయం చేయడం ద్వారా పండుగ యొక్క అసలు ఉద్దేశ్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. పండుగలోని ఆధ్యాత్మిక విషయాలను వివరించారు.అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నమాజు నుంచి స్థానిక ఖబరస్థానలకు చేరుకుని తమ పూర్వీకుల సమాధులను సందర్శించి వారికి నివాళులర్పించారు.బక్రీద్‌ను పురస్కరించుకుని పేదలకు దానధర్మాలు నిర్వహించారు.

# ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు -ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను పురస్కరించుకొని నంద్యాల భీమవరం రోడ్డులోని అల్వార్ ఖాన్ ఈద్గా నందు గురువారం ప్రత్యేక ప్రార్ధనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్ధనలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ప్రత్యేక ప్రార్ధనలలో కూర్చున్నారు. ప్రార్ధనల అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని, హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, సమానత్వానికి నిదర్శనం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో, శాంతిసౌఖ్యాలతో వర్ధిల్లాలని అల్లాను ప్రార్థించామని తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్, అబ్దుల్ హాదీ, ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 28**



తెలుగు దేశం పార్టీ మహానాడు 2026 రెండు రోజుల కార్యక్రమాలను ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఘన విజయవంతం చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, క్లస్టర్ కన్వీనర్, యూనిట్ & బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు, యువత మరియు అభిమానులకు హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో, నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమాల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి వేలాది కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు. 11 క్లస్టర్లలో క్రమశిక్షణతో, అద్భుతమైన ఏర్పాట్లతో, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు. క్లస్టర్ స్థాయి నుండి గ్రామ/వార్డు స్థాయి వరకు ప్రతి కార్యకర్త చూపిన ఐక్యత, కృషి మరియు సమన్వయం పార్టీ బలోపేతానికి మరింత బలాన్నిచ్చాయి. ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మరియు నియోజవర్గ పరిశీలకులు పి. ముని శేఖర్ రెడ్డి కి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు.

# ఘనంగా విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు






**నంద్యాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానాయకుడు ఎన్టీఆర్: మంత్రి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

తెలుగుజాతి ఖ్యాతిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నంద్యాల ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక స్టార్ హీరో మాత్రమే కాదని, భారత రాజకీయాల్లోనే వ్యవస్థను మార్చిన ఒక అసలైన "డిస్రప్టర్" (గేమ్ చేంజర్) అని కొనియాడారు. "తెలుగువాడు" అనే గుర్తింపును, పౌరుషాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఆయనని స్మరించుకున్నారు. వెండితెరపై దేవుడిగా పూజలందుకున్న ఎన్టీఆర్, 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 'చైతన్య రథం' ద్వారా సామాన్య ప్రజల చెంతకు వచ్చి ప్రజా విప్లవానికి నాంది పలికారు అన్నారు. రూ.2 లకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలిని తీర్చడమే కాకుండా, శతాబ్దాల భూస్వామ్య పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి గ్రామీణ పేదలకు నిజమైన స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కంటే 20 ఏళ్ల ముందే (1986లోనే) హిందూ వారసత్వ చట్టంలో కూతుళ్లకు సమాన ఆస్తి హక్కు కల్పించిన దార్శనికుడు ఎన్టీఆర్ అని అన్నారు . శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపన ద్వారా మహిళా విద్యకు ప్రోత్సహించారని. 1984 ఆగస్టు సంక్షోభంలో ఢిల్లీ పీఠాన్ని ఎదిరించి, ప్రాంతీయ ఆత్మగౌరవాన్ని కాపాడారని . 'నేషనల్ ఫ్రంట్' చైర్మన్‌గా దేశంలో సంకీర్ణ యుగానికి, బలమైన ఫెడరల్ వ్యవస్థకు పునాది వేశారని అన్నారు . 1983 విజయవాడలో ప్రారంభమైన మొదటి మహానాడు సాంప్రదాయం నేటికీ క్యాడర్‌లో నిరంతర చైతన్యాన్ని నింపుతోందని, మే 28న ఆయన జయంతి వేడుకలను నిర్వహించుకోవడం తెలుగువారందరికీ ఒక సెంటిమెంట్ అని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ గారి జీవన సూత్రాన్ని ఆదర్శంగా తీసుకుని, సమాజ సేవకు, సంక్షేమానికి పునరంకితం కావడమే ఆ మహానాయకుడికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసేని, కండే శ్యామ్ సుందర్ లాల్, ఉప్పరి సురేష్ కుమార్, బింగుమల్లె శ్యామ్సుందర్ గుప్తా, పసుపులేటి నారాయణ, రామకృష్ణ, సాయిరామ్, నాగరాజు కుమార్ మరియు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని "జై ఎన్టీఆర్... జై జై ఎన్టీఆర్" అంటూ నినాదాలు చేశారు.

# దద్దరిల్లిన డిజిటల్ మహానాడు వేడుకలు









**భారీ సంఖ్యలో తరలివచ్చిన పసుపు సైన్యం**

**జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తిన నాగలదిన్నె గ్రామం**

**నందవరం పల్లె వెలుగు మే 28**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బివి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో నాగలదిన్నె క్లస్టర్ 1 పరిధిలో రెండవ రోజు డిజిటల్ మహానాడు కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ముందుగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేదిక స్థలం నుండి నాగలదిన్నె బస్టాండ్ వరకు భారీ ర్యాలి నిర్వహించారు. డీజే శబ్ధాలతో టీడీపీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్ర్యమంలో పాల్గొని డ్యాన్సులు వేస్తూ జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. ర్యాలి అనంతరం డిజిటల్ స్క్రీన్ లపై కేంద్ర కార్యాలయం నుండి వెలువడుతున్న ప్రసంగాలను వీక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సైన్యం కోసం పెద్ద ఎత్తున భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది. మెనూలో భాగంగా అక్కడకు చేరుకున్న వారందరికీ బిర్యాని రైస్ తోపాటు చికెన్ కర్రీ, మజ్జిగను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా నందవరం మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. మహానాడు అంటే టీడీపీ శ్రేణులకు ఒక పండుగ లాంటిదని, డిజిటల్ మహానాడులో భాగంగా నందవరం మండల చరిత్రలో గుర్తుండిపోయేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరెడ్డి చూపించన బాటలో ప్రజలకు చేరువగా ఉంటూ ప్రజాసేవను నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించేలా, ప్రజా సమస్యలను పరిష్కరంచేలా ప్రతి ఒక్క టీడీపీ సైనికుడు కష్టపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ముని శేఖర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య ,క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి, వెంకట్రాంరెడ్డి, రామకృష్ణారెడ్డి ,పూల చింత బండే గురుస్వామి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పావతి, శ్రీనివాస్ రెడ్డి, రంగయ్య చిట్టి, డబ్బా ఈరన్న, సామిల్, వివిధ గ్రామాల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 28




ఎమ్మిగనూరు పట్టణ లోని మరియు వివిధ మండలాల నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారని మీడియా తో ఎమ్మిగనూరు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలు, అభివృద్ధి లక్ష్యాలపై కీలక తీర్మానాలు ఆమోదించబడ్డాయని తెలుగుదేశం పార్టీ మూడు తరాల నుండి మహిళా సాధికారత కు మహిళలు మహారాణులు గా చూడాలన్న ఆలోచన ను ఆచరణలో తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యం గా 33% మహిళా రిజర్వేషన్ ను కేంద్రం ఆమోదం తెలిపిన తెలపకపోయినా రాబోయే సంస్థగత ఎన్నికల నుండే మహిళా రిజర్వేషన్ ను అమలుచేస్తాం అని లోకేష్ బాబు గారు హామీ ఇవ్వడం అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని ఆమె కొనియాడారు.కనీసం మహిళా రిజర్వేషన్ బిల్లు కు ఆమోదం తెలపని గొడ్డలి పార్టీ ని రాష్ట్ర మహిళలే ఆ పార్టీ ని భూస్థాపితం చేస్తారని ఆమెతెలిపారు.మహానాడులో రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, సామాజిక న్యాయం అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందని "స్త్రీ శక్తి"కు ప్రాధాన్యత ఇస్తూ మహిళల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని నాయకత్వం సంకల్పం వ్యక్తం చేసిందని ఆమె తెలిపారు.పార్టీ బలోపేతం, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం మరింత బలపడేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారని తెలిపారు.మహానాడు కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో, ఉత్సాహంతో సాగి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆమె తెలిపారు.

# పాణ్యం లో రెండవ రోజు ఘనంగా డిజిటల్ టిడిపి మహానాడు





**పాణ్యం మే 28 పల్లె వెలుగు..**

పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. వాడవాడలా పసుపు జెండాలు ఎగరాలనే లక్ష్యంతో మహానాడు రెండో రోజు కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.మండల కన్వీనర్ గణపం జయరామిరెడ్డి, క్లస్టర్ ఇన్ఛార్జులు రంగ రమేష్, మిలటరీ సుబ్బారెడ్డి,దేవదానం, లాయర్ బాబు ఆద్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకుని పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. హైబ్రిడ్, వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడుకు భారీ స్పందన లభించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిన టిడిపి సిద్ధాంతాలను ప్రజలలో తీసుకెళ్లేందుకు ఈ మహానాడు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు.అదే విధంగా డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పెరుగుతున్నాయని వారు వివరించారు.ఇంధనం పొదుపు, సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో మహానాడును డిజిటల్ రూపంలో క్లస్టర్ స్థాయిలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,బూత్ కమిటీ ఇన్ఛార్జులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మండుతున్న ఎండలు

**సోలార్ హట్స్ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం**

**మే 28 పల్లె వెలుగు..**

ఢిల్లీ ప్రజలకు ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నగరంలో సోలార్ హట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. స్థానిక షాలిమార్ బాగ్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయబోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు మండుతున్నాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు ఎండలకు తాళలేకపోతున్నారు. మరోవైపు ఎండలో బయటకు వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నగరంలో సోలార్ హట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. స్థానిక షాలిమార్ బాగ్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయబోతున్నారు. దీని గురించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్లదనాన్ని అందించేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి అన్నివైపులా గడ్డిని ఏర్పాటు చేస్తారు. స్ప్రింక్లర్ సిస్టమ్ కూడా ఉండటం వల్ల లోపల అంతా చల్లదనాన్ని పరుచుకుంటుంది. ప్రజలకు దీనివల్ల నీడతోపాటు చల్లదనం లభిస్తుంది. ఇది సోలార్ శక్తి మీద నడుస్తుంది. ఈ హట్స్‌లో ప్రజలు ఎండ సమయంలో విశ్రాంతి తీసుకోవచ్చు. పౌరులు లోపల కూర్చోవడానికి సీటింగ్ ఏర్పాట్లు ఉంటాయి. అలాగే, చల్లటి మంచి నీరు అందుబాటులో ఉంటుంది. ఫోన్ ఛార్జింగ్ సౌకర్యం కూడా కల్పిస్తారు.

## బాలల గళం,టిడిపి పార్టీకి బలం



**దొర్నిపాడు మే 28 పలివెలుగు న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువకిశోరం రాష్ట్రమంత్రి టిడిపి జాతియఅధ్యక్షుడు నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో మహానాడు సంబరాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దొర్నిపాడు మండలంలోని బుర్ర రెడ్డి పల్లె గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బాలల గలం టిడిపి పార్టీకి బలం అనే నినాదంతో జెండాలు చేతబట్టి సభకు బయలుదేరారు, నేటి బాలురే రేపటి పౌరులు అనిచాటేఎందుకు యువ కిశోరాలు రమేష్ చౌదరి నాయకత్వంలో జై ఎన్టీఆర్ జై జై టిడిపి నినాదాలు చేశారు, ఎన్టీఆర్ ఆశయాలను అనుభవాలను గుర్తుకు చేసుకుంటూ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు నడుం బిగించేందుకు మహానాడుసభకు వచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు కాకర్ల శీను చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన నందమూరి తారక రామారావు జయంతి







**ఆదోని (పల్లె వెలుగు ) :**

వేడుకలు మరియు మహానాడు పండుగ. ఆదోని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మీనాక్షీ నాయుడు ఆధ్వర్యంలో, గత రెండు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్న యుగపురుషుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు మరియు మహానాడు ఉత్సవాలు ఈరోజు ముగింపు వేడుకలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా, బ్రహ్మాండంగా ముగిశాయి.క్లస్టర్-1 పరిధిలో జరిగిన ఈ మహానాడు వేడుకల చివరి రోజు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున, జనసందోహంగా తరలివచ్చి ప్రోగ్రామ్‌ను సూపర్ సక్సెస్ చేశారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ అరేకల్లు రామకృష్ణ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు ప్రముఖ నాయకులు రంగన్న మరియు ఇతర ముఖ్య నాయకులు.రెండు రోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో, చివరి రోజు కూడా కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఐక్యతను, బలగాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## హొళగుంద మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు





**హొళగుంద పల్లె వెలుగు మే 28**

హొళగుంద మండల కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు, సోదరీమణులు, చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొత్త దుస్తులు ధరించిన ప్రజలు ఆనందోత్సాహాల మధ్య పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. జమాఅతే అహలెహదీస్ మత పెద్దల ఆధ్వర్యంలో స్థానిక పెద్ద మసీదు నుంచి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు అల్లాను స్మరిస్తూ ఈద్గాకు చేరుకుని ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈద్గాలో మౌల్వి హబీబుల్లా బక్రీద్ నమాజును నిర్వహించగా, మౌల్వి సమీఉల్లా ముస్లిం సోదరులను ఉద్దేశించి ప్రసంగించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగబలిదానాన్ని ప్రతి ముస్లిం జీవితంలో స్మరించుకోవాలని ఆయన సూచించారు. ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలిదానానికి సిద్ధం చేసిన త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు, అశ్లీలతకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్ దుర్వినియోగం వల్ల భవిష్యత్ దెబ్బతినకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మంచి నడవడిక, పరస్పర గౌరవం, సోదరభావంతో జీవించాలని ఉపదేశించారు. ప్రపంచ శాంతి, ప్రజల ఆరోగ్యం, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు కళకళలాడాలని మౌల్వీలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం హిందూ, ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని “ఈద్ ముబారక్” అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. అహలే సున్నత్ జమాత్, దూదేకుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఈద్గాలలో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. ఎల్లార్తి, గజ్జహల్లి , ఇంగలదహాల్, వందవాగిలి, సులువాయి, హెబ్బటం, నెరనికి, ముద్దటమాగి గ్రామాల్లో కూడా బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగా శాంతిభద్రతల దృష్ట్యా సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం మత పెద్దలు, మౌల్వీలు, ఇమామ్‌లు, మౌజాన్‌లు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడు మహోత్సవంలో సరికొత్త సాంకేతికత







### క్లస్టర్ స్థాయిలో హైబ్రిడ్ విధానం అభినందనీయం.. డోన్ ఎమ్మెల్యే కోట్ల

**పల్లె వెలుగు–ప్యాపిలి**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘మహానాడు 2026’ మహా పండుగ రెండవ రోజు వేడుకలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్తగా సాగాయనీ ఇంధన పొదుపు, సమయ నిర్వహణే లక్ష్యంగా డిజిటల్ భౌతిక రూపాల కలయికతో క్లస్టర్ స్థాయిలో హైబ్రిడ్ విధానంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు .ఇందులో భాగంగా ప్యాపిలి పట్టణంలోని స్థానిక షాది ఖానా నందు క్లస్టర్–05 పరిధిలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డోన్ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. తొలుత ఆయన తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను సామాన్య ప్రజలకు సైతం చేరువ చేస్తూ, సమాజ ప్రయోజనాల కోసం నిరంతరం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని కొనియాడారు. “ఇంధన పొదుపు, సమయపాలన, పార్టీ కార్యకర్తల మధ్య పటిష్టమైన సమన్వయం సాధించడమే లక్ష్యంగా ఈ ఏడాది మహానాడు కార్యక్రమాలను హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం నిజంగా అభినందనీయం అన్నారు. మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై కీలకమైన చర్చలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సాంకేతికతను జోడించి పార్టీ శ్రేణులను ఒకే తాటిపైకి తెచ్చిన ఈ ప్రయోగం రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ డిజిటల్ ప్రసార కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక,శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, ఖాజాపీర్, రమేష్ రెడ్డి,కొంగనపల్లి మధు, రాంమోహన్, నాగేంద్ర, నేరేడుచర్ల వెంకటేష్, చల్లా వీర, ఎస్కేవలి, వార్డ్ మెంబర్ వెంకటేష్,మధు,డిష్ శ్రీను, పరమేశ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ‘బక్రీద్’ వేడుకలు-శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు

**పల్లె వెలుగు-ప్యాపిలి**





మండల కేంద్రమైన ప్యాపిలితో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే త్యాగానికి ప్రతీక అయిన ‘బక్రీద్‘ (ఈద్–ఉల్–అధా) పండుగ వేడుకలను గురువారం ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ముస్లిం సోదరులు, చిన్నలు, పెద్దలు అందరూ సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానానికి, మసీదులకు భారీగా చేరుకున్నారు. విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు ఈద్గా మైదానంలో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్. ఆధ్వర్యంలో బక్రీద్ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బక్రీద్ పండుగ విశిష్టతను, హజరత్ ఇబ్రహీం త్యాగాన్ని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని, పేదలకు దానధర్మాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక దువా (ప్రార్థన) చేశారు. మిన్నంటిన పండగ సంబరాలు. నమాజ్ పూర్తయిన తర్వాత ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ‘ఈద్ ముబారక్’ అంటూ ప్రేమగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న పిల్లలు ఉత్సాహంగా పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ముస్లిం ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు అందజేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్యాపిలి పోలీసులు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. నమాజ్ సమయాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. బక్రీద్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, భక్తిభావంతో ముగిశాయి.



# ఘనంగా రెండవ రోజు మహానాడు









--కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,,

**నందవరం,పల్లెవెలుగు మే 28 :**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మండల కేంద్రమైన నందవరంలో తెలుగు జాతి ఆరాధించే మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని టిడిపి మండల నాయకులు కొనియాడారు.మండలంలోని క్లస్టర్-2 పరిధిలో రెండవరోజు మహానాడు డిజిటల్ కార్యక్రమాన్ని కురువ కళ్యాణ మండపం క్లస్టర్ ఇన్చార్జి ధర్మపురం గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు పి.ముని శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,చిన్నకొత్తిలి డీసీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,టీడీపీ మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,మండల టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్,బ్రహ్మానంద రెడ్డి గజేంద్ర రెడ్డి లు హాజరయ్యారు.ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు,మాజీమంత్రి బీవీ మోహన్ రెడ్డి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ముందుగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల సీనియర్ నాయకులు అయిన ముగతి ఈరన్న గౌడ్,మాధవరావు దేశాయి,ధర్మపురం గోపాల్,రైస్ మిల్లు నారాయణ రెడ్డి లను హాలహర్వి గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు యర్రన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా సన్మానించారు.అనంతరం అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక: ఎమ్మెల్యే బుడ్డా





**మహానంది, పల్లె వెలుగు**

తెలుగుదేశం రాజకీయ పార్టీ మాత్రమే కాదని,తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిక అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానందిలోని కమ్మ సత్రంలో రెండవ రోజు వర్చువల్ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రుల ప్రసంగాన్ని వీక్షించారు.ముందుగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వర్చువల్ మహానాడు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఎన్టీఆర్ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందుకోవడంలో శ్రీశైలం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందన్నారు. రాజకీయంలో మహిళాలకి 33 శాతం రిజర్వేషన్ అందించడంలో మన ప్రభుత్వమే అగ్రగామిగా ఉందన్నారు.రానున్న స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పలు గ్రామాల మహిళలను



ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. రెండు రోజులపాటు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నాయకులను, క్లస్టర్లు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం రాముడు గౌడ్, ఉల్లి మధు,గంగవరపు శశికళ కొండారెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, పాశం శ్రీనివాసులు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# భాస్కర్ రెడ్డి కాలనీ నందు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఇంటి పత్రం.





**ఆదోని (పల్లె వెలుగు ) :**

ఆదోని పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి కాలనీ నందు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో అక్కడి కాలనీ ప్రజలు కర్రల సహాయంతో విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం జరిగింది. దీంతో చిన్నపాటి వర్షం వచ్చిన వెదురుబొంగలు కిందపడి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. కావున ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వెయ్యాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,నాయకులు కృష్ణమూర్తి, నాగేంద్ర కాలనీ వాసులతో కలిసి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర శేఖర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని తెలిపారు.

# గడిదేముల మండలంలో ఘనంగా రెండవ రోజు మహానాడు

మహిళలకే ప్రాధాన్యత మహానాడు ముఖ్య ఉద్దేశం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..







**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో రెండో రోజు మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితరెడ్డి హాజరై మహానాడు యొక్క ముఖ్య ఉద్దేశ్యంమని మహిళలకు ఎక్కువ ప్రాధాతనిస్తున్నట్లు గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆరాధించే మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.మండలంలోని క్లస్టర్-7, మరియు 8 పరిధిలో రెండవరోజు మహానాడు డిజిటల్ కార్యక్రమాన్ని మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జిలు పంట దిలీప్ కుమార్ రెడ్డి ,వంగాల శ్రీనివాసరెడ్డి, సుభద్రమ్మ ,పోగుల జయప్రకాశ్ రెడ్డి ,దేశం సత్యనారాయణరెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పిలుపునిచ్చారు.అనంతరం అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు. సమావేశానికి వచ్చిన అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలు మహిళలు చుట్టుపక్కల గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు భార్యా ఎత్తును పాల్గొని సభను విజయవంతం చేశారు.

## కొలిమిగుండ్లలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం



**కొలిమిగుండ్ల ( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :-**

కొలిమిగుండ్ల మండలంలో రాష్ట్ర స్థాయి మహానాడు కార్యక్రమం సందర్భంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, వి.ఆర్. లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కొలిమిగుండ్ల రాంకో కమ్యూనిటీ హాల్ దగ్గర్నుంచి బెలూం గుహల సమీపంలోని బృందావన ఫంక్షన్ హాల్ వరకు మోటార్ సైకిల్ పై ర్యాలీతో రావడం జరిగినది. తర్వాత ఈ కార్యక్రమాన్ని డిజిటల్ విధానంలో ఏర్పాటు చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా నాయకులు,కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, అభిమానులు తదితరులకు చూపించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మహానాడు ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సంక్షేమ పథకాలపై చర్చించిన విషయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని మహానాడు ప్రసారాన్ని ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## ప్రతి కార్యకర్తకు గుర్తింపు -ఎమ్మెల్యే



**మహానంది, పల్లె వెలుగు**

తెలుగుదేశం పార్టీ కోసం అంకిత భావంతో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మహానందిలోని కమ్మ సత్రంలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ కార్యకర్తలుగా పనిచేస్తున్న పలువురు మహిళలను ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. షేక్ ముంతాజ్ తెలుగుదేశం పార్టీలో గత 30 సంవత్సరాలుగా ఉంటూ సేవలను అందిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ కార్యకర్తగా గుర్తించి సన్మానించడంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేరణికి గ్రామంలో తీవ్రమైన తాగునీటి సంక్షోభం

**బోర్లు ఎండిపోవడంతో గుక్కెడు నీటికోసం గ్రామస్తుల అవస్థలు**

**హోళగుంద పల్లె వెలుగు మే 28**



హోళగుంద మండలంలోని నేరణికి గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. మండుతున్న ఎండల ప్రభావంతో గ్రామంలోని అనేక బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రక్షిత తాగునీటి పథకాలు సక్రమంగా పనిచేయకపోవడం, కొళాయిల్లో చుక్క నీరు కూడా రాకపోవడంతో గ్రామస్తులు గుక్కెడు నీటికోసం మైళ్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. పత్యేకంగా మహిళలు, వృద్ధులు గంటల తరబడి నీటి కోసం క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కొంతమంది రైతులు వ్యవసాయ బావుల వద్ద నుంచి తాగునీరు తెచ్చుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు. పశువులకు కూడా నీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడంతో పాటు గ్రామంలో శాశ్వత పరిష్కారం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి





**నివాళులర్పించిన టిడిపి నాయకులు కార్యకర్తలు.**

**శ్రీ శక్తి మహానాడు మహిళల భాగస్వామ్యతో సక్సెస్**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**





మహానాడుకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అనంతపురం 12 క్లస్టర్లను వీక్షించిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మరియు అబ్జర్వర్ మాన్వి దేవేంద్రప్ప అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో దాదాపు రెండు రోజుల్లో 25వేల ప్రజలు వీక్షించారు తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, భావితవరాలకు మార్గదర్శి, బడుగు బలహీన వర్గాలకు దేవుడు, మన స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా అనంతపురం నగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి గారు క్లస్టర్లు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నీవాళు లర్పించారు, రెండు రోజులు జరిగిన శ్రీ శక్తి మహానాడు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి అబ్జర్వర్ గా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప దాదాపు 12 క్లస్టర్లను రెండు రోజులపాటు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తో వీక్షించారు, ప్రతి ఒక్క క్లస్టర్ లో మహిళలు ఎక్కువ ఉండటంతో మహిళల పట్ల హర్షం వ్యక్తం చేసినారు, తెలుగుదేశం పార్టీ మహిళల పట్ల ఎప్పుడు అండగా నిలుస్తుంది, స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు సమన హక్కు కల్పించారు, అలాగే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని రంగంలో 33 మహిళా రిజర్వేషన్ కల్పించడానికి ముందుకు వచ్చారు, స్త్రీ అంటే మహాశక్తి మహిళల చరిత్రను తిరగ రాయడానికే తెలుగుదేశం పార్టీ పుట్టింది అని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలి ప్రజల పట్ల అందంగా ఉండాలి, తెలుగుదేశం పార్టీలో అందరూ కార్యకర్తలే నాయకుడుగా తయారవ్వాలి అని సూచించారు.

# కేరళ మాజీ సీఎం విజయన్ పై ఈడీ దాడులను ఖండిస్తూ సీపీఎం నిరసన

**ఆదోని (పల్లె వెలుగు ) :**





సిపిఎం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ నివాసం మరియు వారి కుటుంబ సభ్యుల నివాసాలపై ఈడి దాడులను ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి.ఈరన్న పట్టణ,మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడి మరియు సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం పరిపాటిగా మారిందని ఇలాంటి దాడులను ప్రజలు ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.గత పది సంవత్సరాలుగా కేరళను అభివృద్ధి పథంలో నడిపించి అవినీతి లేని రాష్ట్రంగా పేదరికం లేని రాష్ట్రంగా 100 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా గుర్తింపు తీసుకొచ్చిన పినరాయ్ విజయన్ లాంటి మాజీ ముఖ్యమంత్రి పై ఈడి దాడులు అంటే హాస్యాస్పదంగా ఉందని వారన్నారు.సుమారు ఐదు గంటలపాటు జరిపిన దాడుల్లో ఏ ఒక్క ఆధారం లేక బిక్క మొఖం వేసుకొని ఈడి తిరుగు ముఖం పట్టాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి దాడులకు సిపిఎం పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని ఎవరు భయపడరని వీటిని ధైర్యంగా తిప్పి కొడతామని వారన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కుట్రపూరితమైన ఇలాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించి భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్ గోపాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఉచ్చిరప్ప, పట్టణ నాయకులు కృష్ణమూర్తి, నాగరాజు, అజీమ్ ఖాన్, నాగేంద్ర, వెంకటేష్, నేతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను విమర్శించినంత మాత్రాన మీ నేరాలు ఒప్పులైపోవు -రాహుల్ గాంధీ

**ధర్మేంద్ర ప్రధాన్‌కు రాహుల్ గాంధీ కౌంటర్ (పల్లె వెలుగు ) :**



సీబీఎస్ఈ ఓఎస్ఎం అంశంపై ప్రశ్నించినందుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనపై చేసిన విమర్శలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. తనపై మాటల దాడి చేసినంత మాత్రాన ధర్మేంద్ర ప్రధాన్ చేసిన నేరాలు ఒప్పులైపోవని రాహుల్ గాంధీ విమర్శించారు. నన్ను విమర్శించినంత మాత్రాన మీ నేరాలు ఒప్పులైపోవు.. ధర్మేంద్ర ప్రధాన్‌కు రాహుల్ గాంధీ కౌంటర్ సీబీఎస్ఈ ఓఎస్ఎం అంశంపై ప్రశ్నించినందుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనపై చేసిన విమర్శలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. తనపై మాటల దాడి చేసినంత మాత్రాన ధర్మేంద్ర ప్రధాన్ చేసిన నేరాలు ఒప్పులైపోవని రాహుల్ గాంధీ విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ గురువారం స్పందించారు. ఇటీవల నీట్ పేపర్ లీక్ సహా, సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై కూడా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాహుల్ ప్రశ్నించారు.

# దుర్గాపేట కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్ చలంరెడ్డి.**

**పల్లె వెలుగు పీతంచెర్ల ప్రతినిధి (మే 28) :--**

పట్టణంలోని దుర్గాపేట న్యూ బిల్డింగ్ కాలనీలో గత రెండు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. బోరుబావికి సంబంధించిన విద్యుత్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడంతో కాలనీలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పలుమార్లు నగర పంచాయతీ అధికారులు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య గురించి తెలుసుకున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి గురువారం సాయంత్రం కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడం లేదని, పిచ్చి మొక్కలు అధికంగా పెరిగిపోయాయని, వీధిలైట్లు వెలగడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దీనిపై స్పందించిన చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ శనివారంలోగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో తన సొంత నిధులతోనే విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని



అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ కాలువలను వెంటనే శుభ్రం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చైర్మన్ వెంట బుగ్గన మధుసూదన్ రెడ్డి, ఎద్దులన్న, సుందర రాజు, జగదీష్, కృష్ణమూర్తి, మృత్యుంజయుడు, నత్తి చంద్ర, కానాల రాజు, మధు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే మా లక్ష్యం గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి





**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో గడివేముల ఎస్సైనాగార్జున రెడ్డి సామాజిక బాధ్యత. సమాజంలో జరుగుతున్న వాటి గురించి మహిళల రక్షణ మరియు సాధికారతకు అవసరమైన కొన్ని ముఖ్యమైన అంశాలు వివరించారు. అనంతరం శాంతి బుద్రతల గురించి మహిళా చట్టాలు చాలా ఉన్నాయని వాడి గురించి కఠిన చట్టాలు: మహిళలపై హింసను అరికట్టడానికి పోక్సో లాంటి చట్టాలను పటిష్టంగా అమలు చేయడం విరుస్తూ, భద్రతా వాతావరణం: మహిళలు ప్రతిచోటా నిర్భయంగా, స్వేచ్ఛగా తిరిగే వాతావరణాన్ని సృష్టించడం పౌరులందరి కర్తవ్యం. అవగాహన: స్త్రీలను గౌరవించడం మరియు వారి రక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలనే ఆలోచనను సమాజంలోకి బలంగా తీసుకెళ్లాలి. బాల వివాహాలు మరియు స్త్రీల రక్షణ మరియు హక్కులకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల కోసం ఏర్పాటుచేసిన నంబర్ల గురించి నమోదు చేసుకోవచ్చు, సమాజంలో మహిళలకు ఎప్పుడు ఏలాంటి అవుకు తగులుకు తేడా జరిగిన సంబంధిత వాటి గురించి మీరు డౌన్లోడ్ చేసుకుంటే వాటి వలన కలిగే ప్రయోజనాలు చాలా ఉంటాయి అత్యవసర పరిస్థితులు 100/112 సంబంధించిన నెంబర్లకు మీరు ఉపయోగించుకోవాలని ఎస్సై నాగార్జున రెడ్డి తెలియజేశారు, అదేవిధంగా బాల్య వివాహాలు మరియు వృత్తిరీత్యా మహిళలు తెలియజేశారు .కుటుంబ పరిపోషణ




గురించి రోజుకు రూపాయి చొప్పున దాచుకుంటే అత్యవసర పరిస్థితులు మేలుకొలుపు విధంగా ఉంటుందని అర్థమయ్యే విధంగా ఆయన వివరించారు, అనంతరం మహిళల శాంతి భద్రత గురించి పద్ధతులు ఎల్లవేళలా మహిళలకు పోలీసు సిబ్బంది ఉంటుందని ఈ సమావేశంలో ఆయన తెలిపారు. అనంతరం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది గురించి తనిఖీ చేసి పలు సూచనలు వారికి తెలియజేశారు.

# భారత మామిడిపండ్లపై జపాన్‌లో 20 ఏళ్ల తర్వాత మళ్లీ నిషేధం

**పల్లె వెలుగు దిన పత్రిక**

భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాకిచ్చింది. ఈ సీజన్‌కుగాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్ లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్ లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా



ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టంచేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి. భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు 20-30 శాతం పడిపోయాయి. రవాణా ఖర్చులు పెరగడంతోపాటు కంటైనర్ల కొరత కూడా వేధిస్తోంది. మరోవైపు దేశంలో తీవ్రమైన

వడగాడ్పులవల్ల పంట దిగుబడి తగ్గింది. మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టంచేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి. భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జపాన్ నిషేధం వారిని మరింత కుంగదీసింది. 1986 నుంచి 2006 వరకు కూడా పండ్ల ఈగల కారణంగా జపాన్ భారత మామిడిపై నిషేధం విధించింది. వీహెచ్‌టీ ప్రక్రియను అమలు చేశాకే ఆ నిషేధాన్ని ఎత్తివేశారు. ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం జపాన్‌తో చర్చలు జరుపుతున్నప్పటికీ, ఈ సీజన్‌లో ఎగుమతులు తిరిగి ప్రారంభం కావడం కష్టమేనని నిపుణులు భావిస్తున్నారు.

# రెండవ రోజు మహానాడు సభకు



**నందవరం పల్లె వెలుగు మే 28**

నందవరం మండలం కనకవీడు గ్రామం నుండి రెండవ రోజు మహానాడు సభకు కార్యకర్తలు బయలుదేరి జరిగింది. టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలుతో మా ఐటి మరియు విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బీవీ జయానాగేశ్వరరెడ్డి ఆచరణలో.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదము తో వర్చువల్ మినీ మహానాడు సభను నాగలదిన్నె గ్రామం నందు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో. 1.కార్యకర్తే అదినేత.అంటూ.శ్రీ శక్తి గా తీర్మానం చేస్తూ సభలో తీసుకున్న తీర్మానలు ఎంతో గొప్పగా ఉన్నాయి అని కార్యకర్తలు అందరు కూడా చెప్పడం జరిగింది.. స్క్రీన్ ద్వారా మినీ మహానాడు ఎంతో గొప్పగా ఉన్నదాని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, డీలర్ నరసింహులు మునిస్వామి దుబ్బన్న భీమన్న లక్ష్మన్న దేవదాసు పురుషోత్తం మోజేష్ అశోక్ కుమార్, రామలింగప్ప, మాన్దొడ్డి ఈరన్న, పరమేష్ ఈరన్న శివ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడివేముల మండలంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ



**పల్లె వెలుగు దిన పత్రిక**

గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలో ఉన్న అన్ని గ్రామంలో ముస్లిం ముల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రజలు ఘనంగా నిర్వహించారు, బక్రీద్ పండగ మహోన్నతి త్యాగానికి ప్రీతిక పైన బక్రీద్ పండుగను గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింలు భక్షేత్ర జరుపుకున్నారు ఆయా గ్రామంలో ఈద్గాల దగ్గరికి వెళ్లి ప్రార్థనలు పాటించి సామూహిక పద్ధతులో ముస్లింలు స్థానిక గ్రామాల వద్ద నుంచి అక్కడికి చేరుకున్నారు అక్కడి నుంచి వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ముస్లింలు ఒకరినొకరు అలింగం చేసుకుని భక్తితో అల్లా ప్రీతికరంతో ప్రార్ధన నిర్వహించారు అనంతరం వారు ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్య బోధన ద్వారా పద్ధతులను పాటించి సమాజానికి మంచి చేసే విధంగా చేకూర్చులని ఈ కార్యక్రమంలో తెలిపారు,ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు బారి పాల్గొని ఈ పండుగ జరుపుకోవడం జరిగింది.

# 70 శాతం గాజా ఆక్రమణ

**జెరూసలేం : పల్లె వెలుగు దిన పత్రిక**



సైన్యానికి నెతన్యాహు ఆదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ.. గాజాలో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్లు ఆగటం లేదు. గాజాస్ట్రిప్‌లో మరింత భూభాగాన్ని తమ ఆధీనంలో తెచ్చుకునేందుకు ఆదేశించినట్టు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు గురువారం ప్రకటించారు. ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్లు ఆగటం లేదు. గాజాస్ట్రిప్‌లో మరింత భూభాగాన్ని తమ ఆధీనంలో తెచ్చుకునేందుకు తన సైన్యాన్ని (ఐడీఎఫ్)ను ఆదేశించినట్టు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు గురువారం ప్రకటించారు. గాజాలో 70 శాతం భూభాగాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకుంటామని ఆయన తాజాగా ప్రకటించారు. నెతన్యాహు వ్యాఖ్యలు పాలస్తీనా సంక్షోభాన్ని మరింత పెంచాయి.గాజాలో పౌర పరిస్థితులు మరింత దిగజారుతాయని సహాయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలో నిరంతర సైనిక చర్యలు మానవతా పరిస్థితుల్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నాయి. నెతన్యాహు వెస్ట్‌బ్యాంక్‌లో మాట్లాడుతూ, 'గాజాస్ట్రిప్‌లో 60 శాతం భూభాగం ఇప్పుడు మా ఆధీనంలో ఉంది. దీనిని 70 శాతానికి విస్తరించడమే మా ధ్యేయం' అని అన్నారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసు -ఏడున్నర గంటల పాటు విజయసాయిరెడ్డి విచారణ



పల్లె వెలుగు  దిన పత్రిక

బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారించిన అధికారులు. మద్యం పాలసీ కేసుతో తనకు సంబంధం లేదన్న విజయసాయిరెడ్డి. రాజ్ కెసిరెడ్డి పేరు తప్ప తాను ఎవరి పేరు చెప్పలేదని వెల్లడి. ఏపీ మద్యం కుంభకోణం కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని ఈడీ సుమారు ఏడున్నర గంటల పాటు విచారించింది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మద్యం పాలసీ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. తాను ఎవరి పేర్లను అధికారులకు చెప్పలేదని వెల్లడించారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన విషయాలన్నీ రాజ్ కెసిరెడ్డికి మాత్రమే తెలుసని చెప్పానని వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో సీజ్ చేసిన మొబైల్ ఫోన్‌లలోని వివరాలను ఈడీ అధికారులు సేకరించారని తెలిపారు. లోపల ప్రశ్నలు, విచారణలు పెద్దగా ఏమీ జరగలేదని పేర్కొన్నారు. తన ఫోన్‌లోని డేటా ట్రాన్స్ ఫర్ కోసం పిలిచినట్లు చెప్పారు. వారికి అవసరమైన సమాచారం తన ఫోన్‌లో ఉంటుందనే ఉద్దేశంతో ఆ డేటాను తీసుకున్నట్లు చెప్పారు. మద్యం పాలసీ కుంభకోణం ఎలా జరిగింది, ఏం జరిగిందనే విషయాలు తెలిసిన వ్యక్తి రాజ్ కెసిరెడ్డి మాత్రమే అన్నారు. ఇప్పటి వరకు తాను ఆయన ఒక్కరి పేరు తప్ప ఎవరి పేరునూ చెప్పలేదని అన్నారు. సిట్ అధికారులకైనా, ఈడీ అధికారులకైనా తాను ఇదే విషయం చెప్పానని అన్నారు. తనను ఎవరు లక్ష్యంగా చేసుకున్నా భయపడే వ్యక్తిని కాదని వ్యాఖ్యానించారు. తిరుమల వెంకన్న సాక్షిగా తాను ఎలాంటి తప్పు చేయలేదని విజయసాయిరెడ్డి అన్నారు.

# అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు: అచ్చెన్నాయుడు



పల్లె వెలుగు  దిన పత్రిక

జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్న అచ్చెన్న. చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్లే 2019లో టీడీపీకి నష్టం జరిగిందని వ్యాఖ్య వైసీపీ మరోసారి అధికారంలోకి రాకుండా పాతిపెడదామన్న అచ్చెన్న. వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... అహంకారం మాత్రం పోలేదు. కుట్రలు, కుతంత్రాలు మానడం లేదు“ అని దుయ్యబట్టారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

# అది గొడ్డలి పార్టీ, మాది రాజ్యాంగాన్ని నమ్మిన పార్టీ: హోం మంత్రి అనిత

**టీడీపీ మహానాడులో అనిత ప్రసంగం**

**ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు**

**చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్న అనిత**


పల్లె వెలుగు  దిన పత్రిక



20 ఏళ్లు టీడీపీ అధికారంలో ఉంటే ఏపీ ప్రపంచంలోనే నెంబర్ వన్. మహానాడును మహిళలకు అంకితమివ్వడంపై చంద్రబాబుకు ధన్యవాదాలు. తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలన విధ్వంసకరంగా సాగిందని, అది ప్రజావేదిక కూల్చివేతతో మొదలైందని ఆరోపించారు. ప్రత్యర్థి పార్టీని“గొడ్డలి పార్టీ“గా అభివర్ణించిన ఆమె, టీడీపీ రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ అని స్పష్టం చేశారు. మహానాడు రెండో రోజు రాజకీయ తీర్మానాన్ని బలపరుస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి కోసం పోరాడిన మహిళలను బూటుకాళ్లతో తొక్కించారని, నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని అనిత ధ్వజమెత్తారు. దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని మండలికి పంపిన నీచపు ఘనత ఆ పార్టీదేనని తీవ్రంగా విమర్శించారు. తాము గొడ్డళ్లు చేతికిచ్చే పార్టీ కాదని, యువనేత లోకేష్ రాజ్యాంగబద్ధమైన పాలన అందిస్తారని, ఆయన చేతిలో ఉన్నది 'రెడ్ బుక్' అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అనిత అన్నారు. 2014లో నవ్యాంధ్రకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు, అమరావతి, పోలవరం పనులను పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000కు పెంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు. రానున్న 20 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగితే, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ మహానాడును మహిళలకు అంకితం చేసిన చంద్రబాబుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పాలనలో విధ్వంసమే: సోమిరెడ్డి  తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 రెండో రోజు సమావేశాలు వాడివేడిగా సాగాయి. మౌలిక సదుపాయాలు, దేవాలయాల పరిరక్షణపై ప్రవేశపెట్టిన తీర్మానాల సందర్భంగా టీడీపీ నేతలు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. మౌలిక సదుపాయాలపై ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. 2019-24 మధ్య వైసీపీ పాలనలో రాష్ట్రంలో కేవలం 1,800 కిలోమీటర్ల రోడ్లు మాత్రమే నిర్మించారని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 5,050 కిలోమీటర్ల రహదారులను నిర్మించిందని ఆయన పోల్చి చెప్పారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని రోడ్లలో 50 శాతం దెబ్బతిన్నాయని ఆరోపించారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతులు 1,631 రోజుల పాటు ఉద్యమం చేశారని, ఈ పోరాటంలో 230 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. “మావిగన్“ పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని, వారి గన్ కల్చర్ ఇంకా పోలేదని విమర్శించారు. 'గొడ్డలి పార్టీ' పాలనలో దేవాలయాలు ధ్వంసమయ్యాయి: పనబాక లక్ష్మి. దేవాలయాల పరిరక్షణ తీర్మానంపై టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి ప్రసంగించారు. 'గొడ్డలి పార్టీ' పాలనలో దేవాలయాలు ధ్వంసమయ్యాయని, తిరుపతి లడ్డూను అపవిత్రం చేశారని ఆమె ఆరోపించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులను గత ప్రభుత్వంలోని నేతలు దోచుకున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం అర్చకుల వేతనాలు, ధూప దీప నైవేద్యాల నిధులను పెంచిందని, వేద పండితులకు గౌరవ వేతనం అందిస్తోందని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో దేశవ్యాప్తంగా 5,000 దేవాలయాల నిర్మాణం చేపట్టామని వివరించారు.

# లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తున్నాం -'మహానాడు'లో చంద్రబాబు

పల్లె వెలుగు  దిన పత్రిక



“జై కార్యకర్త“ నినాదంతో ముగిసిన టీడీపీ మహానాడు.. 24.5 లక్షల మంది హాజరు. గొడ్డలి పార్టీకి గంజాయి, బ్లేడ్, పేటీఎం బ్యాచ్‌లు ఉన్నాయంటూ చంద్రబాబు తీవ్ర ఆరోపణలు. గతంలో పరదాల పాలన, ఇప్పుడు ప్రజల మధ్య పాలన సాగిస్తున్నామని వెల్లడి. పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చారిత్రక ప్రకటన. “జై కార్యకర్త... జై జై కార్యకర్త“ అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ రాజకీయాలకు, ప్రభుత్వ పాలనకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మహానాడు ముగింపు వేదికపై నుండి ఉద్విగ్న ప్రసంగం చేశారు. రెండు రోజుల పాటు డిజిటల్ వేదికగా అత్యంత వైభవంగా జరిగిన ఈ మహానాడులో కార్యకర్తే అధినేత అనే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తూ పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు చారిత్రక ప్రకటన చేశారు. బీసీలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తామని ఉద్ఘాటించారు.  ఈ వర్చువల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల నుండి, 12 దేశాల నుండి ఏకంగా 24.5 లక్షల మంది హాజరుకావడం ఒక చరిత్ర అని, రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకే సాధ్యమని చంద్రబాబు అన్నారు. కార్యకర్తే పార్టీకి బలం, భవిష్యత్తు ప్రసంగం ఆద్యంతం చంద్రబాబు కార్యకర్తల త్యాగాలను, సేవలను స్మరించుకున్నారు. “శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ నా పాదాభివందనం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను“ అని ఆయన భావోద్వేగంతో ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశామని, వారి పిల్లల విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. “ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను“ అని భరోసా ఇచ్చారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిన కార్యకర్తలే తనకు శిరోధార్యమని చెబుతూ, వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు. గొడ్డలి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు. ప్రతిపక్షంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “గొడ్డలి పార్టీకి అధికారం పోయింది, ప్రతిపక్ష హోదా పోయింది, అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్రలు, కుతంత్రాలు మానడం లేదు“ అని దుయ్యబట్టారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ వంటి ఏడు విధ్వంసక విభాగాలున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, అదే సమయంలో నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిత్వానికి మరక అంటకుండా జాగ్రత్తపడాలని హితవు పలికారు. “డబ్బు పోతే సంపాదించుకోగలం, క్యారెక్టర్ పోతే కోలుకోలేం“ అని ఆయన నొక్కి చెప్పారు. “గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్“ అనేదే మన నినాదం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా పాలనే మా నమూనా. గత పాలనను “పరదాల పాలన“గా అభివర్ణిస్తూ, తమది ప్రజల మధ్య ఉండే ప్రభుత్వమని చంద్రబాబు స్పష్టం చేశారు. “గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయి. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం“ అని తెలిపారు.  “సీఎం అంటే కామన్ మ్యాన్“ అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్“కు నిదర్శనమని అన్నారు. సంపద సృష్టి - సర్వతోముఖాభివృద్ధి. సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. “ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం అందించడమే టీడీపీ లక్ష్యం“ అని స్పష్టం చేశారు. ఒకటో తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్లతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.  గోదావరి-కావేరి అనుసంధానంతో పాటు, గోదావరి నీటిని నల్లమల సాగర్‌కు తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భవిష్యత్తులో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అక్రమ పత్రికలు మెగా డీఎస్సీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, యువతలో అశాంతి సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు భరోసా. ఈ మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లు  తీసుకొస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి టెక్నాలజీ ఎంత అవసరమో, మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మికత కూడా అంతే అవసరమని, ఈ రెండింటి కలయికతోనే “ఆనందాంధ్రప్రదేశ్“ సాధ్యమవుతుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పోరాడినట్టే సోషల్ మీడియాలోనూ పోరాడాలి 'మహానాడు'లో రామ్మోహన్ నాయుడు

పల్లె వెలుగు దిన పత్రిక



మహానాడు-2026లో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి. ఎన్టీఆర్ ఆత్మగౌరవం, చంద్రబాబు ఆత్మవిశ్వాసం, లోకేష్ మనోధైర్యం పెంచారన్న రామ్మోహన్. రాష్ట్రానికి సుస్థిర పాలన అందించడం టీడీపీ బాధ్యత అని స్పష్టీకరణ. మూడు తరాలుగా టీడీపీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తే, ప్రతిపక్షం కత్తుల సంస్కృతిని ప్రోత్సహించిందని విమర్శ. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం ఎంతగా శ్రమిస్తున్నామో, అదే స్థాయిలో సోషల్ మీడియాలో కూడా కష్టపడాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి పోరాటంతో పాటు, ఆన్‌లైన్‌లో కూడా పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు-2026 రెండో రోజు కార్యక్రమంలో ఆయన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, 1982లో ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించి దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించారని గుర్తుచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్‌ను గద్దె దించి అధికారంలోకి వచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని చంద్రబాబు తన పాలనలో నిజం చేసి చూపిస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి, యువతను ప్రోత్సహించిన పార్టీ టీడీపీ అని తెలిపారు. పార్టీ మూడు తరాల నాయకత్వం గురించి ఆయన ఆసక్తికరంగా వివరించారు. ఎన్టీఆర్ తెలుగువారికి ఆత్మగౌరవాన్ని నేర్పితే, చంద్రబాబు "విజన్" అనే పదానికి అర్థం చెప్పి రాష్ట్రానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచారని అన్నారు. ఇక నారా లోకేష్, "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" నుంచి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లి కేవలం రెండేళ్లలో రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ వంటి ఏడు విధ్వంసక విభాగాలున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, అదే సమయంలో నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిత్వానికి మరక అంటకుండా జాగ్రత్తపడాలని హితవు పలికారు. "డబ్బు పోతే సంపాదించుకోగలం, క్యారెక్టర్ పోతే కోలుకోలేం" అని ఆయన నొక్కి చెప్పారు. "గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్" అనేదే మన నినాదం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా పాలనే మా నమూనా. గత పాలనను "పరదాల పాలన"గా అభివర్ణిస్తూ, తమది ప్రజల మధ్య ఉండే ప్రభుత్వమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయి. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం" అని తెలిపారు. "సీఎం అంటే కామన్ మ్యాన్" అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనమని అన్నారు. సంపద సృష్టి - సర్వతోముఖాభివృద్ధి. సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం అందించడమే టీడీపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఒకటో తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్లతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి-కావేరి అనుసంధానంతో పాటు, గోదావరి నీటిని నల్లమల సాగర్‌కు తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భవిష్యత్తులో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అక్రమ పత్రికలు మెగా డీఎస్సీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, యువతలో అశాంతి సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ వంటి ఏడు విధ్వంసక విభాగాలున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, అదే సమయంలో నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిత్వానికి మరక అంటకుండా జాగ్రత్తపడాలని హితవు పలికారు. "డబ్బు పోతే సంపాదించుకోగలం, క్యారెక్టర్ పోతే కోలుకోలేం" అని ఆయన నొక్కి చెప్పారు. "గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్" అనేదే మన నినాదం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా పాలనే మా నమూనా. గత పాలనను "పరదాల పాలన"గా అభివర్ణిస్తూ, తమది ప్రజల మధ్య ఉండే ప్రభుత్వమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయి. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం" అని తెలిపారు. "సీఎం అంటే కామన్ మ్యాన్" అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనమని అన్నారు. సంపద సృష్టి - సర్వతోముఖాభివృద్ధి. సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం అందించడమే టీడీపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఒకటో తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్లతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి-కావేరి అనుసంధానంతో పాటు, గోదావరి నీటిని నల్లమల సాగర్‌కు తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భవిష్యత్తులో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అక్రమ పత్రికలు మెగా డీఎస్సీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, యువతలో అశాంతి సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం అయితే, చంద్రబాబు ఆత్మవిశ్వాసం పెంచారని, ఇప్పుడు లోకేష్ మనో ధైర్యాన్ని నింపుతున్నారని అభివర్ణించారు. తమ పార్టీ మూడు తరాలుగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, డ్వాక్రా సంఘాలు, 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి ఉన్నతికి పాటుపడితే, ప్రతిపక్ష పార్టీ మాత్రం మూడు తరాలుగా వేట కొడవళ్లు, కత్తులు, గొడ్డళ్ల సంస్కృతిని ప్రోత్సహించిందని ఆయన విమర్శించారు. గత 44 ఏళ్లుగా ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని టీడీపీ నిలబడిందని, ఈసారి రాజకీయ తీర్మానంలో "సంకల్పం, కర్తవ్యం" అనే రెండు అంశాలు కీలకమని అన్నారు. రాష్ట్రానికి సుస్థిరమైన పరిపాలన అందించాల్సిన బాధ్యత, కర్తవ్యం తెలుగుదేశం పార్టీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమానికి తరలివచ్చిన 15 లక్షల మంది కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.

# పవన్ వల్లే ఉద్యోగం, భూమి ఆ లాజిక్ ఎలా మిస్ అయ్యారు -హైపర్ ఆది

పల్లె వెలుగు దిన పత్రిక

సుగాలి ప్రీతి తల్లి విమర్శలకు హైపర్ ఆది కౌంటర్. పవన్ ప్రశ్నించిన తర్వాతే మీ కుటుంబానికి సాయం అందిందని వెల్లడి. ఓట్ల కోసం పోరాడే వ్యక్తి పవన్ కల్యాణ్ కాదని వ్యాఖ్య. పక్కవాళ్ల మాటలు విని పవన్‌ను నిందించవద్దన్న ఆది. పాలు పోసిన వ్యక్తినే కాటేయడం సరికాదని హితవు. కర్నూలు జిల్లాకు చెందిన సుగాలి ప్రీతి కేసు వ్యవహారం ఏపీ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపుతోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై సుగాలి ప్రీతి తల్లి చేసిన విమర్శలకు జనసేన నేత, సినీ నటుడు హైపర్ ఆది ఘాటుగా స్పందించారు. పక్కవాళ్ల మాటలు విని, పవన్ కల్యాణ్ లాంటి వ్యక్తిని విమర్శించడం తగదని హితవు పలికారు. సాయం చేసిన వ్యక్తినే నిందించే మనస్తత్వం ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. ఇటీవల సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసి, తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని, ఓట్ల కోసమే ఈ అంశాన్ని వాడుకున్నారని ప్రీతి తల్లి ఆరోపించారు. ఈ నేపథ్యంలో హైపర్



ఆది ఒక వీడియో ద్వారా స్పందించారు. "అమ్మా.. మీరు మీ పాప కోసం పోరాడుతున్నప్పుడు ఏ ప్రభుత్వమైనా స్పందించిందా? పవన్ కల్యాణ్ గారు ఈ అంశాన్ని లేవనెత్తిన తర్వాతే దేశం మొత్తం తెలిసింది. ఆయన ప్రశ్నించిన తర్వాతే భయపడి అప్పటి ప్రభుత్వం మీ భర్తకు ఉద్యోగం, మీకు భూమి ఇచ్చింది. ఈ చిన్న లాజిక్ మీరు ఎలా మిస్ అయ్యారు? పవన్ డిమాండ్ చేయకముందే ప్రభుత్వం ఇచ్చి ఉంటే అది ప్రేమ అనుకోవచ్చు. ఆయన అడిగాక ఇచ్చారంటే అది ఆయనపై ఉన్న భయం అనుకోవాలి" అని ఆది వివరించారు. "పవన్ కల్యాణ్ ప్రోద్బలంతోనే కేసు సీబీఐకి వెళ్లింది. ఛార్జిషీట్‌లో పేర్లు మార్చేసి, సీబీఐకే అంతుచిక్కకుండా ఉన్న కేసు గురించి పవన్ ఇంకెంతకాలం పోరాడాలి? లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనమని అన్నారు. సంపద సృష్టి - సర్వతోముఖాభివృద్ధి. సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం తన నెల జీతం కూడా తీసుకోకుండా పిఠాపురంలోని అనాథ పిల్లలకు ఇచ్చే వ్యక్తి, కులమతాలు చూడకుండా రైతులను ఆదుకునే వ్యక్తి ఓట్ల కోసం ఒక అంశాన్ని వాడుకుంటారా? పాలు పోసిన వ్యక్తినే కాటేసే మనస్తత్వం మీకు ఎలా వచ్చిందో అర్థం కావడం లేదు. పక్కవాళ్ల మాటలు విని పవన్‌ను విమర్శించడం మానుకోవాలి. పవన్ కాకుండా మీకు ఎవరైనా న్యాయం చేయగలిగితే, నా జీవితంలో జనసేన గురించి మాట్లాడను" అంటూ ఆది సవాల్ విసిరారు. ఈ పరిణామంతో సుగాలి ప్రీతి కేసు మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# చంద్రబాబు బూట్లు ఎప్పుడు తుడుస్తావ్ -కొడాలి నానికి వెనిగండ్ల రాము ప్రశ్న



53 వేల ఓట్లతో ఓడిపోయినా నానికి బుద్ధి రాలేదన్న వెనిగండ్ల రాము. గుడివాడ ప్రజలు నానిని ఎప్పుడో మర్చిపోయారని ఎద్దేవా. సిగ్గు, శరం లేకుండా విమర్శలు చేస్తున్నాడని మండిపాటు. మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిపై టీడీపీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో చంద్రబాబు గెలిస్తే ఆయన బూట్లు తుడుస్తానని కొడాలి నాని అన్నారని... ముందు చంద్రబాబు బూట్లు తుడిచిన తర్వాతే కొడాలి నాని రాజకీయాల గురించి మాట్లాడాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొడాలి నాని కార్పొరేటర్ గా కూడా గెలవలేడని... ఇది తన సవాల్ అని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొడాలి నానిని గుడివాడ ప్రజలు 53 వేల ఓట్లతో చిత్తుగా ఓడించారని... అయినా ఆయనకు బుద్ధి రాలేదని రాము అన్నారు. విజయవాడలో మీడియా ముందు మాట్లాడటం కాదని... దమ్ముంటే గుడివాడలో అడుగు పెట్టాలని సవాల్ విసిరారు. గుడివాడలో నాని సీటు గల్లంతయిందని... అసలు ఆయన గురించి మాట్లాడటం కూడా వేస్ట్ అని చెప్పారు. గుడివాడ ప్రజలు నానిని ఎప్పుడో మర్చిపోయారని అన్నారు. జనాలు ఛీ కొడుతున్నా కొడాలి నాని సిగ్గు, శరం లేకుండా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కొడాలి నాని... చంద్రబాబు బూట్లు ఎప్పుడు తుడుస్తావో చెప్పు అని ప్రశ్నించారు. గుడివాడ రాజకీయాలపైనే పట్టు లేని కొడాలి నానికి రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడటం అవసరమా? అని ఎద్దేవా చేశారు.

# మహానాడు సంచలన రికార్డు సృష్టించింది -నారా లోకేశ్



పల్లె వెలుగు దిన పత్రిక


మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్. వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి. అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్. రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య. తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ-అటెండెన్స్ లో వీరంతా నమోదు చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం" అని తెలిపారు. "సీఎం అంటే కామన్ మ్యాన్" అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు. జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

# భాగ్యశ్రీ బోర్సే గురించి అలాగే అనుకుంటున్నారు మరి




గ్లామరస్ బ్యూటీగా భాగ్యశ్రీ సక్సెస్ లు లేకపోయినా తగ్గని క్రేజ్ అందంలో ఆమె తరువాతనే అంటున్న యూత్ 'లెనిన్'పై ఆశలు పెట్టుకున్న భాగ్యశ్రీ 'పెద్ది'లో ఆమె కూడా ఉంటే బాగుండేదంటున్న ఫ్యాన్స్ భాగ్యశ్రీ బోర్సే .. పాల సరస్సులో పూసిన తెల్లకలువలాంటి అందం. అమరశిల్పి జక్కన ఊహకి కూడా అందని శిల్పం. మబ్బులను .. మెరుపులను కలిపి చేసినట్టుగా కనిపించే రూపం. చోళులు .. చాళుక్యుల కాలం నాటి శిల్పాల వరుసలో తప్ప, ఈ మధ్య కాలంలో ఎవరూ ఎక్కడా చూడని ఒక లావణ్య విశేషం. విశాలమైన కళ్లతో విన్యాసాలు చేస్తూ ఆమె యూత్ హృదయాలను కొల్లగొట్టేస్తోంది. అలాంటి భాగ్యశ్రీ బోర్సే గురించి మాట్లాడుకోని కుర్రాళ్లు ఉండరనే చెప్పాలి. తెరపై భాగ్యశ్రీని చూసిన కుర్రాళ్లంతా ఈ అమ్మాయికి నటన తెలియక పోయినా ఫరవాలేదు. అలా తెరపై కనిపిస్తూ ఉంటే చాలానే అనుకుంటారు. అందువల్లనే పెద్దగా సక్సెస్ లు లేకపోయినా, అవకాశాలు మాత్రం వెతుక్కుంటూనే వస్తున్నాయి. వచ్చే నెల చివరి వారంలో ఈ సుందరి 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే ఒక టాక్ బలంగానే వినిపిస్తోంది. అయితే ఇక్కడ మరో విశేషం ఏమిటంటే, 'పెద్ది' సినిమాలో భాగ్యశ్రీ కూడా మెరిసి ఉంటే బాగుండేదనే ఒక టాక్ ఇప్పుడు షికారు చేస్తోంది. 'పెద్ది'లో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా, ఐటమ్ సాంగ్ లో శృతిహాసన్ సందడి చేయనుంది. వచ్చే నెల చివరి వారంలో ఈ సుందరి 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే ఒక టాక్ బలంగానే వినిపిస్తోంది.మార్కెటింగ్ పరంగా చూసుకుంటే, మేకర్స్ నిర్ణయం సరైనదే అయినా, గ్లామర్ పరంగా చూసుకుంటే, భాగ్యశ్రీ కూడా ఎక్కడో ఒక చోట మెరిసే ఛాన్స్ ఇచ్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చరణ్ తరువాత సినిమాలోనైనా ఈ బ్యూటీకి ఛాన్స్ దొరుకుతుందేమో చూడాలి మరి.

# మహేశ్ బాబు వారణాసి వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్ ఆన్ ది వే




మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. జక్కన్న టీం నెక్ట్స్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్ తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్ స్టాప్ నెల పాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్ బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీ ఫస్ట్ పార్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయన్నట్టు ఇప్పటికే ప్రకటించింది టీం. సెకండ్ పార్ట్ 2029లో వస్తుందని వార్తలు రాగా.. రాజమౌళి టీం రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.

# నిజాయితీ పరుడే కానీ..



వడ్డే నవీన్, రాశి సింగ్, శిల్పా తులస్కర్, వివేక్ రఘు వంశీ, రఘుబాబు, శివన్నారాయణ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించిన సినిమా 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు–. ఈ మూవీని జూన్ 19న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ గురువారం ఈ మూవీ నుంచి 'టా టా' అనే తొలి సాంగ్‌ని రిలీజ్ చేశారు. కళ్యాణ్ నాయక్ స్వరపరిచిన ఈ పాటను భాస్కరభట్ల రాశారు. నకష్ అజీజ్ ఎనర్జిటిక్ వాయిస్‌తో పాటను మరో లెవల్‌కు తీసుకెళ్లారు. ఈ పాట ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు క్యారెక్టర్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. సాధారణ కానిస్టేబుల్ నిజాయితీగా ఉంటూ ఇతరులకు సాయం చేస్తూనే మొండివాడుగా ఉంటుంటాడనే విషయాలను ఈ పాట తెలియజేస్తోంది. విజయ్ పోలాకి కంపోజ్ చేసిన కొరియోగ్రఫీ చాలా బావుంది. విజయ మాధవి కంబైన్స్ బ్యానర్‌పై నందమూరి తారక రామారావుతో బొబ్బిలిపులి, చిరంజీవితో లంకేశ్వరుడు, కృష్ణంరాజుతో కటకటాల రుద్రయ్య బ్లాక్ బస్టర్ చిత్రాలు సహా ఎ.ఎన్.ఆర్, కృష్ణ వంటి దిగ్గజ నటులతో ఎన్నో క్లాసిక్ చిత్రాలను రూపొందించిన సీనియర్ నిర్మాత వడ్డే రమేష్ తనయుడే వడ్డే నవీన్. తండ్రి గొప్ప సినీ వారసత్వాన్ని కొనసాగిస్తూ వడ్డే నవీన్ ఇప్పుడు మంచి కథా చిత్రాలను నిర్మించాలనే లక్ష్యంతో వడ్డే క్రియేషన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు.విజయ్ పోలాకి కంపోజ్ చేసిన కొరియోగ్రఫీ చాలా బావుంది. విజయ మాధవి కంబైన్స్ బ్యానర్‌పై నందమూరి తారక రామారావుతో బొబ్బిలిపులి, చిరంజీవితో లంకేశ్వరుడు, కృష్ణంరాజుతో కటకటాల రుద్రయ్య బ్లాక్ బస్టర్ చిత్రాలు సహా ఎ.ఎన్.ఆర్, కృష్ణ వంటి దిగ్గజ నటులతో ఎన్నో క్లాసిక్ విజయ్ పోలాకి కంపోజ్ చేసిన కొరియోగ్రఫీ చాలా బావుంది. విజయ మాధవి కంబైన్స్ బ్యానర్‌పై నందమూరి తారక రామారావుతో బొబ్బిలిపులి, చిరంజీవితో లంకేశ్వరుడు, కృష్ణంరాజుతో కటకటాల రుద్రయ్య బ్లాక్ బస్టర్ చిత్రాలు సహా ఎ.ఎన్.ఆర్, కృష్ణ వంటి దిగ్గజ నటులతో ఎన్నో క్లాసిక్ ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'.

# జూన్‌లో టాలీవుడ్ జాతర 'పెద్ది' నుంచి 'స్వయంభూ' వరకు రిలీజ్





2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. 2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. జూన్ మొదటి వారంలోనే టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊపు రానుంది. జూన్ 3న 'అసురాసుర' సినిమా విడుదల కానుంది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇక జూన్ 4న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ట్రైలర్, టీజర్లు సోషల్ మీడియాలో భారీ హైప్ క్రియేట్ చేశాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో యాక్షన్, ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అదే వారంలో జూన్ 5న 'రావ్ బహదూర్' విడుదల కానుంది. అలాగే హాలీవుడ్ ఫాంటసీ యాక్షన్ చిత్రం 'మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్' కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మొదటి వారంలోనే బాక్సాఫీస్ వద్ద మంచి పోటీ కనిపించనుంది. జూన్ రెండో వారం మాత్రం కాస్త నెమ్మదిగా ఉండనుంది.

# నవ్వించే 'లఫూట్ గ్యాంగ్




ఎల్ఆర్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై కొండాపూర్ లక్ష్మీకాంత్ రెడ్డి నిర్మాతగా, అనురాగ్ అధర్వ రాజు రచనా దర్శకత్వంలో ప్రారంభమైన చిత్రం 'లఫూట్ గ్యాంగ్. రామానాయుడు స్టూడియోలో పూజ కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ చిత్ర ప్రారంభానికి దర్శకుడు పవన్ సాధినేని, నిర్మాత బివిఎస్ రవి, హీరోలు రాజ్ తరుణ్, ఆకాష్ పూరి, అలీ, రాహుల్ విజయ్, నటి దీప్శిక, అర్చన అయ్యర్, దర్శక, నిర్మాత అనిల్ కడియాల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నటుడు అలీ క్లాప్ కొట్టగా, దర్శకుడు పవన్ సాధినేని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. హీరోలు రాజ్ తరుణ్, ఆకాష్ పూరి చేతుల మీదుగా స్క్రిప్ట్ అందించారు. రాఖీ, రిత్విక్, అభినవ్, నందు, ఆంటోనీ కార్తిక్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ టాలీవుడ్ సీనియర్ నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు అనురాగ్ మాట్లాడుతూ, '1990ల నాటి రోజులలో జరిగే ఒక మంచి ఎంటర్టైనింగ్ చిత్రం. ఇప్పటికీ ఆ టైం పీరియడ్ లో ఎన్నో కథలు వచ్చినప్పటికీ ఈ కథ ఖచ్చితంగా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుందిఅని అన్నారు. ఎగ్జిక్యూటీవ్ నిర్మాత వెంకటేష్ అత్తిలి మాట్లాడుతూ, 'వచ్చే నెలలో మా సినిమా షూటింగ్ ప్రారంభం అవుతుంది. 1990ల నాటి ఒక హాస్టల్ లో జరిగే కథగా ఈ చిత్రం తెరకెక్కనుంది. అల్లరి చిల్లరిగా ఉండే ఒక యువకుల గ్యాంగ్ హాస్టల్లో ఎలా ఉంటారు, అలాగే వారి హాస్టల్ లైఫ్ ఎలా ఉంటుంది అనే కథనాలతో ఈ సినిమా ఉండబోతుంది– అని తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com